చకురి కాజులుల్కు
ప్రెసిడెంటు వెజిటబుల్ హేర్ ఆయిల్
RATHOD TRADING CO.
SOWCARPET - MADRAS.

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్
(స్థాపితము : 1923)
ప్రధాన కార్యాలయం: మచిలీపట్టణం
సీజను డిపాజిట్లు
మా బ్యాంకుయొక్క అన్ని బ్రాంచీల యందును సీజను డిపాజిట్లు 31-8-1954 తేదీతో గుజన్తు యగునట్లు యీ దిగువ నుదహరించబడిన వడ్డీరేట్లకు 3 నుండి 4 మాసముల పరిమితికి తీసుకొనబడును.
1. రు. 1,000/-లు, అపై మొత్తములకు నూటికి సం॥కు రు. 3 చొ॥న
2. రు. 5,000/-లు, అపై మొత్తములకు నూటికి సం॥కు రు. 3-4-0 చొ॥న
3. రు. 10,000/-లు అపై మొత్తములకు నూటికి సం॥కు రు. 3-8-0 చొ॥న
ఏలేశ్వరపు రామచంద్రమూర్తి, ఎం. ఏ., బి. ఏ. ఐ. ఐ. బి.
జనరల్ మేనేజరు.

కర్ణుడు-బీడీ
చుక్కలు గ్యారంటీ * కేట్లుగుడ్డిచితం
రు1000 బహుమానం
గుణములేదని రుజువుచేయువారికి
జయరాం & కో
పసలపూడి.

ఇంకా 2 వారాలు కొత్త సం. డిగ్రింపుధరలు. స్ప్రింగ్ వాచీలు 5 సం. గ్యారంటీ.
పక్కా రోల్డుగోల్డు వాచి రు. 23/-
P. Bhawan, Box No. 10833, Calcutta-9

AT LESS THAN HALF PRICES
Wrist watches made by famous Swiss factories.
WRIST WATCH, Pocket Watch, Time Piece. Each Guaranteed 5 Years.
Pocket Watch (Austria) 24/- 10/-
Foreign Alarm Timepiece 30/- 14/-
Superior Alarm Timepiece 35/- 16/-
Jewels Rolled Gold 28/- 36/-
Jewels .. 20 microns 90/- 40/-
Jewels Waterproof 80/- 38/-
Jewels Waterproof 98/- 44/-
Jewels Waterproof 120/- 60/-
Chromecase Miraj 48/- 20/-
Jewels Rolled Gold 58/- 25/-
Jewels Rolled Gold 70/- 32/-
PIONEER WATCH CO.

ఆటు-పోటు

రచన
కుమారి ఛాయ

ఉదయం లేచింది మొదలు రాత్రి ఎప్పుడీయిందా? అని ఎదురుచూడటం; రాత్రి కాగానే ఎప్పుడు తెల్లవారుతుందా? అని చూడటం; ఇంతే కాబోలు జీవితం! అయినా కోమలకి మూర్ఖత్వమే మిటీ! తన ఇష్టం పడిన తర్వాతనేగా నేనామెను పెండ్లి చేసుకున్నాను! అదీగాక యిష్టం లేకపోతే ముందే చెప్పి పెళ్ళి చేసుకోవటం మానివెయ్యాలిగానీ ఇదేమిటీ? నేను గాబట్టి సహిస్తున్నానుగానీ, ఇంకోళ్ళయితేనా? అయినా నేను మాత్రం ఇంకెంతకాలం సహించగలనూ? అబ్బా! కోమలా! నీకు నాపై ప్రేమ లేకుంటే లేకపోయింది. కాలైనా లేదా? మళ్ళీ చదువుకున్న దానివికూడా! అదేమిటీ! కోమల ఇట్లా ఎందుకు మారిపోయింది? ఆ రోజుల్లో ఎంత సరదాగా మాట్లాడేదీ? మా జీవితాలు ఆనందవనంలో విహరిస్తాయని కలలు కన్నానే!.....ఎన్నిసార్లడిగినా ముభావంగా వూరుకుంటుంది. కానీ కారణం చెప్పదు. అసలు మాట్లాడింది మాత్రం ఏదీ? నేను కనిపిస్తేచాలు చిరుదుస్సులాడుతూ అక్కడనుండి లేచిపోతుంది. ఎన్నోసార్లు "కోమల నన్ను పరీక్షిద్దామని ఇదంతా చేస్తుందికాబోలు!" అనుకున్నాను. ఎన్నోసార్లు వర్షంలో తడుస్తూ దాబామీద నిలబడి కోమల వచ్చి నన్ను లోపలకు రమ్మంటుందని ఎదురు చూశాను. కానీ....ఎందుకామె కీ నిర్లక్ష్యం? అయితే ఎందుకు పెళ్ళిచేసుకుంటిరీ? పెద్దవాళ్ళ బలవంతమా? అట్లాంటివాళ్ళు కారే! కోమలా? నేనేం తప్పు చేశానని?

"లోపలకు రా అరుణ్!" మాషీ ప్రేమగా పిలుస్తూంది.

"వస్తాలే మాషీ! కాసేపిక్కడ వుండనీ నన్ను!" మాషీ దాదగ్గరకు వచ్చింది. ఆమె కళ్ళు నావంక ప్రేమగా చూశాయి. స్నేహంగా నా తల నిమురుతూ ఏదో చెప్తున్నట్లుగా పెదవులు కదిపింది. కండ్లలో నీరు తిరిగింది. కంగారుగా అన్నాను. "ఏమిటి మాషీ!"

"ఏం లేదు. నాయనా!" బాధగా చిరునవ్వు నవ్వింది. కొంచెంసేపు మౌనంగా వుండి అస్తమయ సూర్యుని వంక చూస్తూంది.

"కొందరికీవితాల తనలు శాంతి ఎందుకని వుండాదో?" నేను మౌనం వహించాను. మాషీ అడిగిన ఈ ప్రశ్నకు కన్నీరు కార్చగలనుగానీ సమాధానమేమియ్యగలనూ? ఒక్కసారి ఆ నీళ్ళ నిండిన కండ్లతోనే అస్తమయ సూర్యుని అరుణకాంతిలో అందంగా మెరుస్తున్న మాషీ వంక చూశాను. అబ్బ మాషీ ఎంత అందమయిందీ? ఆమె హృదయం ఇంకా అందమయినది. అసలు దానినెవరూ గుర్తించలేరు. కానీ అందమైన మాషీముఖాన కుంకుమలేదు. ఈ లోకాన్నుండి వెళ్ళిపోయే ఉద్దేశం నాన్నగారు దాన్ని తుడిచేశారు. ఆమె ముఖంలో చిరునవ్వులేదు. బట్టీని నాన్నగారి దగ్గరకు తీసుకుపోయిన కలలా దీని నామె దగ్గరనుండి అపహరించింది ఇప్పుడిప్పుడామె కళ్ళలో కాంతిని కోమల అపహరించనా? మానేనా? అని ఆలోచిస్తూంది. మాషీ నా సవతితల్లి అనే జ్ఞానం నా కెన్నడూ కలగదు నా కన్నతల్లి ప్రతికిన్నూ నే నామెను ఇంత కన్నా ఎక్కువగా ప్రేమించేవాడిని కానేమో? మాషీకన్నా ఎక్కువగా ఏ తల్లి నన్నాదరించగలదూ?

"లోపలకు రా అరుణ్! మబ్బు దట్టంగా వట్టింది." తల పైకెత్తి ఆకాశం వంక చూశాను. నా హృదయం లాగే వుంది. కానీ అందులో ఒక విధమైన లోభ వుంది నా హృదయంలో అది లేదు.

"రా అరుణ్! మాషీ ఇంట్లోకి నడిచింది మెల్లిగా, భారంగా మాషీ వెనకాలే లోనికినడిచాను ఎదురుగా హాలులో సోఫాలో కూర్చుని కోమల ఏదో నవల చదువుతూంది. వెక్కిరూపదనుకుంటూనే దగ్గరగా వెళ్ళాను. నా రాక గమనించినంత దీటుగా చదువుతూంది. నల్లని పీర కట్టుకుని తెల్లని జాకెట్టు వేసుకుంది కిటికీలో నుండి వచ్చే పిల్లగాలులకి ముంగురులు చెదరి పడ్డాని ఆమె నుదురుమీద పడ్తున్నాయి నన్నని పొడుగాటి చేతివేళ్ళతో పుస్తకంలో పేజీలు తిప్పటం తప్ప ఈ లోకంతో సంబంధం లేనట్లు కూర్చుంది. ఆ మనోహరాకృతిని చూడగానే అంతకు ముందు నుండి నా హృదయంలో కల్గించుకున్న కాఠిన్యం కరగిపోయింది. మృదువుగా అన్నాను.

"చదువుకుంటున్నావా కోమలా?"

ఉలికిపడి తన అందమైన కళ్ళనెత్తి నా ముఖంలోకి చూసింది. నా హృదయం ఒక్కసారి పులకరించింది. కాని మరుక్షణంలోనే ఎప్పటి ఆకాశంగం.....! కోమల కనుబొమలు కొద్దిగా చిట్లింది "కనబడుతూందిగా!" అని విసుగుగా తన గడికోలకోయి తలుపులు వేసుకుంది హృదయం తీవ్రంగా బుసలు కొట్టింది ఆవేశం హద్దులను దాటిపోయింది. కోమల గది దగ్గరకు వెళ్ళి తలుపు తట్టుతూ బిగ్గరగా "తలుపు తెరు కోమలా!" అన్నాను నా కంఠంలో కాఠిన్యం నాకే ఆశ్చర్యం కలిగించింది.

"ఏమిటది అరుణ్!" మాషీ తీక్ష్ణంగా అంది. ఎప్పుడొచ్చింది అక్కడకు? బహుశా నా ఆజ్ఞలకు వచ్చి వుంటుంది. ఒక్కపరుగున నా గదిలోకి వెళ్ళి ఎదురుమీద వాలిపోయాను. కండ్లలో నీళ్ళు ఆవేదనన్నా ఆగటం లేదు మాషీ వచ్చి ప్రక్కన కూర్చుంది. విగుతో దిండులో ముఖం దాచుకున్నాను. మాషీ స్నేహంగా అంది.

"నాకు తెలుసు నాయనా! కానీ...అంత తొందర మంచికాదు మనం దౌర్జన్యంతో ఏదీ సాధించలేం! కోమల...ఆమె సంగతి నీకు తెలియదు. ఏదో హృదయంలో దాచుకుంది హృదయం విప్పే స్వభావం కాదు కోమలకు. మాషీ ఆగిపోయింది. తల ఎత్తి ఆమెవంక చూశాను.

"ఏమిటి మాషీ!"

"నన్నపార్థం చేసుకోకు అరుణ్! కోమలకు బాధపడటం స్వార్థం! నిజానంగా అంది. మెల్లిగా తనకో తను గొణుక్కొంటున్నట్లు అంది "అవును అంతే!"

"ఏమిటి మాషీ! నువ్వు అందరు అత్తగార్లలాగ.....గారిలాగా అన్నాను. మాషీ హృదయం అంగీకరించటం లేదు, ఏం కోపం కోమల ఏదో మాట్లాడబోయి పెదిమలు నవ్వింది. నాతల తన చల్లనిచేత్తో నిమురుతూ అంది.

"అరుణ్! కోమలను నీ కన్న నేనే ఎక్కువ ప్రేమిస్తున్నాను. నీది స్వార్థపూరితమైన ప్రేమ. నాది స్వార్థరహితమైనది."

"అట్లా అంటే నేను నమ్మకోను మాషీ! ఈ రెండు సంవత్సరాలనుండి నేను కోమలను ఎందుకు ప్రేమిస్తున్నానంటావూ? "మాషీ మందహాసం చేసింది." మరి.....ఇవాళ! నేను నిన్ను చెప్పటాలా కనటంలేదు అరుణ్! నువ్వు కోమలనెంత ఎక్కువగా ప్రేమిస్తున్నావో నాకు తెలుసు. అందుకే నాకీ మనస్తాపం. కానీ....ఎందుకులే పడుకో! అసలే ఆనారోగ్య శరీరం. నామీద దుమ్మెట్టి పోసి మాషీ వెళ్ళిపోయింది. నా హృదయమంతా అల్లకల్లోలంగా వుంది. నాకు నిద్ర ఎక్కడ? గడచిన రోజులు గుర్తువస్తున్నాయి.

ఆరోజు నేను నైకిలుమీద ఇంటికి తిరిగి వస్తున్నాను. ఎదురుగా కోమల స్కూలునుండి పుస్తకాలు చేత్తోపుచ్చుకుని హొయ్యారంగా నడిచివస్తూంది. ఆ ప్రదేశం యస్ యస్. యల్. సి. చదువుతూంది కాబోలు! చూడటం తోనే గుండెలు దడదడ కొట్టుకున్నాయి. పెళ్ళి చూపుల తెల్పినప్పుడు విగ్గుతో తిన్న గారా చూడలేకపోయాను అబ్బ! ఎంత అందంగా వుంది! ఇంక కొంచెం రోజులలో ఈ అందాలరాణి నాదవుతుందని హృదయం పొంగిపోయింది ఇంకలో కోమల తలెత్తి నావంక చూసింది. నా హృదయం జల్లుమంది. చిరునవ్వు వెదజల్లుతున్న పెదిమలను పంటితో నొక్కిపట్టి తలవంచుకుని త్వరగా నడవ సాగింది కోమల. నేను నా సైకిలును ఆమె వెనకనే మెల్లిగా పోనియ్య సాగాను. పలుకరిద్దామనివుంది. కానీ ఎందుకో భయంగా కూడా అనిపించింది. ఎట్లాగో ధైర్యంచేసి మెల్లిగా "కోమలా!" అన్నాను. వినిపించిందో లేదో కోమల పలుకలేదు. ఈ సారి కొంచెం బిగ్గరగా పిలిచాను కోమల తల పైకి ఎత్తి "ఏం" అంది. తిడబడ్డాను. ఏం మాట్లాడాలో ముందే ఆలోచించుకోనందుకు నన్ను నేను తిట్టుకున్నాను. గబుక్కున నోటికి వచ్చింది అనేశాను "ఏం చదువుతున్నావు?" కోమల నవ్వింది. వాలుగా నా వంక చూస్తూ "ఆ రోజు అడిగి తెలుసుకున్నారుగా! మరచిపోయారా?" అంది అల్లరిగా! నాకు బాలా చిన్నతనమయింది. అయినా కోమల మాటలు నాలో భయం పోగొట్టాయి. హుషారుగా అన్నాను.

"నీ నోటివెంట విందామని!"

"నా నోట్లోంచివస్తే ఏమైనా క్రొత్తదనం వస్తుందా ఏం?"

"క్రొత్త సంగతి నాకు తెలియదు. కానీ నీ పెదిమలనుండి వెలువడితే ఆ మాటలకు అందం వస్తుంది" కోమల కొంచెం గర్వంతో కూడిన విగ్గుతో చిరునవ్వునవ్వి తలవంచుకుంది.

"ఇంతకూ చెప్పవా?"

కోమల నవ్వుతూ తన చేతిలో పుస్తకం మీది లేబుల్ చూపింది.

"ఏ నోటిలో వినాలని నే నడుగుతే....."

"ఏం? నా చేతిలో ఉండటం మూలాన్ని ఈ లేబుల్‌కి అందంరాలా?"

ఖలే అల్లరి పిల్ల! సమాధానం చెప్పలేక నవ్వేశాను. కోమల కూడా నవ్వింది ఇంకలో వాళ్ళింటి నందు సమీపించింది. కోమల నా వంక చూసి "ఇంక మీరు వెళ్ళండి"

"ఏం?"

"మీకూ నాకూ బాగుంటే అందరికీ బాగుండ వద్దూ?" మెరుపు తీగలాగ నందులో ప్రవేశించి మరుక్షణంలో మాయమయింది. ఆ రోజు మొదలు ప్రతిరోజూ నే నామెను ఆడేవేళకు కలుసుకునేదాని. ఒక రోజున భయపడుతూ భయపడుతూనే తమాషాగా అన్నాను.

"టికికి పోదామా?"

"ఛీ!" కనుబొమలు చిట్లించి అంది. నేను విగ్గుతో తలవంచుకున్నాను. తొందర పడ్డందుకు చాల బాధపడ్తాను. నా బాధ గుర్తించిందో ఏమో కోమల నవ్వుతూ సానునయంగా అంది.

"తప్పనికాదు కానీ అప్పుడే....ఎందుకూ? ....బీచ్ ఎక్కడికి పారిపోదునా!"

బీచి ఎక్కడికీ పారిపోలేదు. అక్కడికి నే నెన్నోసార్లు వెళ్ళి ఉప్పెత్తున లేచే తరంగాలలో నా ఆవేదనను వెళ్ళబోసుకుంటే అని హేళనగా నవ్వి నా ఆవేదనను అధికం చేసి పారిపోయాయి. రోజులు గడచిపోతున్నవి కోమలలో మార్పే మీలేదు మాషీ కోమలను బాధపడటం నేర్చుతా నన్నది. కానీ ఏం మార్పు కనిపించడంలేదు రోజులు ఎప్పటిలాగే విర్రివ్రక్కంగా గడిచిపోతున్నాయి.

మాషీ కాఫీ తీసుకువచ్చి టిల్లమీద పెట్టింది.

"కోమల ఏం చేస్తూంది మాషీ?"

"నిద్ర పోతూంది."

"మాషీ!"

"ఏమిటి అరుణ్!"

"ఆ రోజు నువ్వు కోమల కేదో బాధపడటం నేర్చుతానన్నావు ఊరుకున్నావేం?"

"నేర్చుతా ననలేదు నేర్పాలి అన్నాను. ఆ పని నువ్వే చెయ్యాలి"

"నేనా? ఏం చెయ్యాలి?" ఆశ్చర్యంగా అన్నాను మాషీ మెల్లిగా నా చెవిలో ఏదో చెప్పింది. నా కండ్లు దీపాలు కమ్మాయి "అదేమిటి మాషీ! విపరీత ఫలితాన్నిస్తుందేమో!"

మాషీ మెల్లిగా నవ్వింది

"నేను అనుభవం కల దానినని నీకుతెలుసు కదా అరుణ్! నీ మేలు కోరేదానినని కూడా తెలుసుననుకుంటాను."

మాషీ లేచింది.

"నేనట్లా చేయలేను మాషీ చేయలేను!" బాధగా అన్నాను. మాషీ ప్రేమగా నన్ను చూసి "నువ్వట్లా అంటావని నాకు తెలుసు నీ యిష్టం ఆలోచించు" అని మెల్లిగా గది విడిచి వెళ్ళిపోయింది

మాషీ మాటలతో నా తల తిరిగిపోయి నట్లయింది.

ఏం చేయాలి? మాషీ మాటలకు కోమల ఏదో మాట్లాడబోయి పెదిమలు పళ్ళతో నొక్కివట్టి ముందుకు నడిచింది

"రేపొద్దున్న పెళ్ళందిలే! అరుణ్! ఈ రాత్రి పస్తు!"

"ఏమిటీ మాషీ నీకీ పాడవస్తం? ఆ నాకసి మీద నీ కింత ఏయఎందుకూ? అంటిరసి పలుపులంటుంది తనే పలుపు! ఎదుటివారి హృదయాలను అర్థం చేసికోలేని మూర్ఖురాలు మన ప్రేమ దీనికి ఎసికిరాదు. పెళ్ళనీ! తనకు లేని ఆంపోళన మన కెందుకూ? ఈ కని ఎంత తప్పుగా ఇంట్లో చిపోతే నా కంతి మన కాంతి!" ఉద్రేకంతో గిజగిజ అనేశాను.

కోమల కెండుమగులలో ద్వారంవద్దకు వచ్చి నా ముఖంవంక చూస్తూ "ఇన్నాళ్ళుగా మీ మనశ్శాంతికి భంగం కలిగించినందుకు క్షమించండి నేను రాల రోజులనుండి ఇక్కడి నుండి వెళ్ళిపోదామనే అనుకుంటున్నాను కానీ.....సరే లెండి.

వెళ్తున్నాను, సెలవు ఇంకెప్పుడూ నేను మీ మనశ్శాంతికి భంగం కలిగించకుండా వుండే లాగ ఆశీర్వదించండి" అని నా పాదాలకు, మాషీ పాదాలకు నమస్కరించి గది దాటి బయటకు నడిచింది నా సర్వస్వం నా దగ్గర నుండి పోతున్నట్లనిపించింది. మాషీ శిలా ప్రతిమలాగా నిలబడిపోయింది. నే నక్కడ నిలువలేక సోఫాలో కూలబడ్డాను. కొంచెం సేపయిన తరువాత మాషీ నా దగ్గరకు వచ్చి మెల్లిగా అంది.

"నిన్నిట్లా చేయమని చెప్పేనా? అరుణ్ నువ్వేనా ఇట్లా చేసింది! ఈ రోజున ఏ కేమైనా పిచ్చి ఎక్కిందా?"

"పిచ్చి ఎక్కినా బాగుండును" ఉద్రేకంతో అన్నాను. మాషీ భారంగా నిట్టూర్చింది పర్యవసానం ఒకటే అయినా నేను చెప్పిన దానికి పూర్తి వ్యతిరేకమయిన పని చేశావు అరుణ్: దీనికి ఫలితం...."

"అబ్బ! నాతో ఈ విషయం గురించి ఇంకేం మాట్లాడవద్దు మాషీ!" అక్కడినుండి లేచి పోయాను. నే నేదో చేయకూడనిది చేశానని నా అంతరాత్మ హెచ్చరిస్తూనే వుంది, హృదయంలో అశాంతి ఇంకా ఎక్కువైంది పాపం! కోమల తిన్నగా యిల్లు చేరుకున్నదో? లేదో? ఏ మో లే! ఆమె ఏ మైతే నాకేం! అనుకుంటాను. కానీ కోమలను గురించి ఆలోచించకుండా వుండగలనా? కోమలను నే నెంత ప్రేమించానూ? కానీ చివరకు అంతా 'రసాభాస' అయింది. పెండ్లి కాకముందు.....అబ్బ! ఆ రోజు రెండు హాయిఅయినవీ! ప్రతిరోజూ కోమలతో మాట్లాడి ఇంటికి వచ్చి ఆమెతో గడపబోయే రాబోయేదాన్ని గురించి ఊహా సౌధాలు నిర్మిస్తూ పడుకునేవాడిని, కోమలతో అసలు పెండ్లి కాకుండా ఆరోజుల లాగే వుండిపోతే ఎంత బాగుండేదీ! అసలు ఎంత ప్రేమికులైనా ఒకరికొకరు దూరంగా వున్నంతకాలమే వారిప్రేమ నిలుస్తుందేమో! దూరంగా వున్నంతకాలం ఒకరికొకరు దేవతలలాగ కనిపిస్తారు. అన్నీ మంచిగుణాలే కనిపిస్తాయి," "నా అదృష్టం పెళ్ళ ఇటువంటి వారి ప్రేమను పొందగలిగానని" అనుకుంటారు. కానీ తీరా పెండ్లయిన తరువాత మానవలక్షణాలయిన కొన్ని దౌర్బల్యాలు మీతద్దాలలోనించి చూసినట్లు కనిపిస్తాయి. ఇక అక్కడినుండి కలతలు ప్రారంభం: అయినా కోమలనాతో ఏమి దౌర్బల్యాన్ని చూసింది? ఏమో? నాకు తెలియని లోపం లేమైనా నాలో వున్నాయేమో? చెప్పితే సరిదిద్దుకునే వాడినిగా! కోమల....ఒకప్పుడు,

"నిజంగా కోమల కోమలే!" అనుకున్న నేనే నా నోటితో కోమలను రాక్షసి! అన్నాను. అవును..... ఆనకేం చేస్తానూ? అబ్బ! ఈ ఆలోచనలతో బుర్ర తిరిగిపోతూంది. కోమల నా దగ్గరనుండి వెళ్ళిపోయిన తరువాత రోజు లింకా భారంగా గడుస్తున్నాయి. ఇదివరకు నిర్లిప్తంగా గడిపే రోజు విప్పుడు ఆందోళనగా గడుస్తున్నాయి. మాషీ ఏదో తెమ్మంటే నైకిలు తీసికొని బజారుకు బయలుదేరాను. రెండు వీధులు దాటానో లేదో కోమల అన్న య్య కనుపించాడు. కాళ్ళు వణికిపోయాయి. గబుక్కున ప్రక్క సందులోకి ప్రవేశించాను.

"మిస్టర్ అరుణ్!" బిగ్గరగా కేక వినిపించింది. వినిపించనట్లు నటించి సాగిపోయాను. కానీ ఇంతలోనే అతని సైకిలు నన్ను సమీపించింది. వినిపించుకోనట్లు నటిస్తారేం అరుణ్‌బాబూ! నేను మీతో మాట్లాడాలి!"

వేగంగా కొట్టుకునే గుండెల్ని బలవంతంగా కొట్టుకునేలా చేయటానికి ప్రయత్నిస్తూ అన్నాను.

"మీరేం మాట్లాడక్కరలేదు. నేనేం తప్పు చేయలేదని నాకు తెలుసు,నే నెవరి మాటలూ వినదల్చుకోలే." అతను నవ్వాడు.

"గుమ్మడి కాయల దొంగంటే భుజాలు తడుముకుంటారేం అరుణ్‌బాబూ! మిమ్మల్ని తప్పుచేశారని పోట్లాడటానికి మిమ్మల్ని పిలుకరించలేదు. అట్లా అయితే మీ యింటికే వచ్చేవాడినిగా! నా చెల్లెలు సంగతి నాకు తెలియదా ఏం? నిన్ను మూర్ఖునిగా ఆనుకట్టున్నారా అరుణ్ బాబూ!"

నా గుండెలు కుదుటపడ్డాయి. తేలికగా నవ్వాను.

"మూర్ఖుడి పనుకోలేదు కానీ,చెల్లెలి మీద ప్రేమ చేతనన్న."

"మనిద్దరం బావమరదులమే కాదు స్నేహితులం గూడా. ఆ సంగతి మర్చిపోయారా?"

"లేదు. ఇంతకూ అసలు సంగతేమిటీ?"

"అసలు సంగతి తెలిస్తే ఇంక లేని దేముందీ! వెంటనే సమస్యా పరిష్కారం జరిగిపోయేది. నాకు కొన్నదు సంగతి మాత్రమే తెలుసు. కోమలపెళ్ళి కాకముందు మీరంటే చాలా యిష్టంగావుండేది. మిమ్మల్ని గురించి తలచుకున్నప్పుడల్లా ఏదో కోరికలు పెండ్లయిన తరువాత కూడా ఇదే కోరికలో వుండేది కానీ ఒక రోజున మా యింటికెవరో అమ్మాయి వచ్చింది. ఆమె, కోమల చాలా సేపేదేదో కబుర్లు చెప్పుకున్నారు ఆ తరువాత ఆ అమ్మాయి వెళ్ళిపోయింది అప్పటి నుండే కోమలలో ఈ మార్పు! అప్పుడిప్పుడు వింటలేగా కూర్చుని ఏడ్చేది. ఎందుకని అడుగితే ఏమీ చెప్పేది కాదు. మీకూ ఈ పాటికి నొక్కింది. నేను ఏగ్గుతో కలవంచుకొన్నాను. కోమల స్వభావం అర్థమయే వుంటుంది.

"అవును కోమల ఎప్పుడూ మనసులో మాట పిప్పిచెప్పదు గుంటనగా మాట్లాడుతుంది."

"ఆ! అతరువాత అమ్మావాళ్ళు అత్తవారింటికి ఎంపించే బయత్నాలు చేస్తూంటే పెళ్ళనని వాలా గోల చేసింది బలవంతంగా ఎంపించారు. సరే ...ఇక ఆ తరువాత చెప్పవలసిందేముంది!"

"మరి మీ అమ్మావాళ్ళు కోమలను అంత రాత్రివేళ ఎందుకొచ్చావని అడుగలేదూ?"

ఆడక్కేం? అంతా చెప్పింది. బాగా చివాట్లు పెట్టారు మళ్ళీ మీయింటికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తూంటే "అట్లాంటి ప్రయత్నాలు చేస్తే ఎందులోనన్నా పడిచావటమో, ఇంట్లోంచి లేచిపోవటమో" చేస్తానంది దాని స్వభావం తెలుసు గనుక "దాని కర్మ" అని వూరుకున్నాం! ఏం చేయగలం?"

నిజం! భారంగా నిట్టూర్పు విడిచి మౌనం వహించాను. మనస్సులో ఆలోచనలు దారితెన్ను లేకుండా పరిగెత్తుతున్నాయి, ఆ రోజు వాళ్ళింటికి వచ్చిన ఆ అమ్మాయి ఎవరూ? ఏం చెప్పివుంటుందీ? నామీద నేరాలా? నా! ఎందుకు చెప్తుందీ! నామీద ఎవరికీ అంతపగ! నా కనకలు ఏ తీలలో పరిణయంలేదే!

"ఏ మిటాలోచిస్తున్నారు అరుణ్‌బాబూ!?"

"కోమల సంగతే! నాకేం పాలుపోవటం లేదు."

"కోమల ఇప్పుడు కాలేజీలో చేరింది."

ఉలికిపడ్డాను. "నిజమా?"

"నిజమే!.....మీ రిప్పుడొకసారి మా ఇంటికి వస్తారా?"

"ఎందుకూ?....నేను రాను. మీ అమ్మా నాన్నగార్ల ముఖం నేను చూడలేను."

"అమ్మా నాన్నగారూ ఇంట్లో లేరు. తాతయ్యకు జబ్బుచేస్తే చూడటానికి వెళ్ళారు. నేనూ కోమల మాత్రమే వుంటున్నాం రండి అరుణ్‌బాబూ!" క్షణంసేపు ఆలోచనలో పడ్డాను. కోమలని చూడాలనిపించింది. కానీ మనసును నిగ్రహించుకున్నాను. ఎందుకూ? పెళ్ళినా గౌరవిస్తుంది గనుకనా?

"నేను రానులే! నాకు పనివుంది."

అతను నవ్వాడు. "ఏం పని! మీ మనసు నాకు తెలుసు అరుణ్‌బాబూ! కానీ ఈ రెండు నెలల్లో కోమల ఎంత మారిపోయిందనుకున్నారూ? అసలు అమ్మా వాళ్ళతో వూరికి వెళ్ళకుండా ఇక్కడెందుకు వుండిపోయిందనుకున్నారూ? అతను మళ్ళీ నా వంక తమాషాలో చూస్తూ కొంచెం నవ్వాడు నా హృదయంలో ఏవో ఆశలు చిగుర్చాయి. హృదయంలో అనాదుపేసిన కోమలపై మమతలు మళ్ళీ తలెత్తాయి. కోమలను చూడందే వుండలేనని పించింది కానీ....ఏదో సంశయం...."మీ రెందుకు అరుణ్‌బాబూ! మీకేమీ అవమానం కలుగనియ్యకుండా చూచే బాధ్యత నాది నన్నే హితునిగా మిమ్మల్ని మా యింటి కాహ్వానిస్తున్నాను. రండి! మీకూ కోమలలాగా పట్టుదల ఎక్కువైనా మీరు రావచ్చు. ఇంకా కోమల కాలేజీ నుండి వచ్చేవేళ కాలేదు."

అతని మాటలు కాదనలేకపోయాను. అతని వెంటే బొమ్మలాగ సైకిలు పోనిచ్చాను. ఆ ఇల్లు చూడడంగానే గుండె జల్లుమంది. ఎందుకో కళ్ళు చెమరించాయి. నన్ను సోఫాలో కూర్చోమని అతను నౌకరును హాలులకి పంపబోతుంటే "ఎందుకోయ్! ఇప్పుడేం వద్దు!" అన్నాను. అతను ఆశ్చర్యంగా నా వంక చూచాడు.

"క్రొత్తగా మాట్లాడతారేం అరుణ్‌బాబూ! నేను మీ యింటికివస్తే మీరూ, మా యింటికి మీరువస్తే నేను ఫ్యూన్‌ని హోలులకుపంపేదం మా మామే గా?" మాట్లాడకుండా కూర్చున్నాను. అతనూ ఏం మాట్లాడలేదు. మనసులో క్షణక్షణానికి ఆందోళన పెరిగిపోతూంది ఈ అర్థంలేని ఆందోళనను ఆపలేకపోతున్నాను ఇంతలో కోమల వచ్చింది. నా గుండె ఆగిపోయినంత పనయింది. నాకు తెలియకుండానే సోఫాలోనుంచి లేచి నిల్చున్నాను. కోమల తడబడింది. చేతిలోనుండి పుస్తకాలు క్రిందపడిపోయాయి. ముఖం తెల్లగా పారిపోయింది. కానీ క్షణంలో తేరుకుని క్రింద బడ్డ పుస్తకాలు తీసికొని లోపలకు నడిచింది. నా హృదయంతూడా యథాస్థానంలోకి చేరుకుంది. మా బావమరది నవ్వుతూ అన్నాడు

"కూర్చోండి అరుణ్‌బాబూ! మా చెల్లెలికి మీకు మర్యాద చేయనక్కరలేదు లెండి."

నేను నవ్వేసి కూర్చున్నాను ఇంతలో హోటలునుండి పలహారాలు, కాఫీ వచ్చాయి కోమల కూడా డ్రెస్ మార్చుకుని హాలులోకి వచ్చి కూర్చుంది

"కూర్చుంటావేం కోమలా!" మా బావమరది నవ్వుతూ అన్నాడు

"మరేం చేయమంటావూ?"

"ఇంటికి గెస్టుని కూడా తీసుకు వచ్చాను. కాస్త సర్వ్ చెయ్యి." కోమల లేచి వాళ్ళ అన్న అజ్ఞను నిర్వర్తించింది. నాకెందుకో ఏమీ తినాలనిపించలేదు. ప్రక్కనున్న పత్రిక తిప్పి పేజీలు తిరగేస్తున్నాను

మా బావమరది తన ప్లేటు ఖాళీచేస్తూ "తినరేమండీ?" అన్నాడు.

"నా కాకలి లేదయ్యా!" అన్నాను.

"ఆకలి లేకపోవడమేమిటీ! ఇది మీకు టిఫిన్ తినికొనే వైపేగా! బహుశా నేను సర్వ్‌చేయబట్టి తినరేమో!" ఏం ఇరగనట్లుగా నవ్వుతూ అంది కోమల.

నాకు నిజంగా మతిపోయినట్లనిపించింది కోమలేనా మాట్లాడుతూంది"

"అవును కోమలా! నువ్వు సర్వ్ చేయబట్టే ఆయన తినలేదు తినివిస్తే తింటాడు" అల్లరిగా నవ్వుతూ అన్నాడు. కోమల కనుబొమలు చిట్లించి కోపంగా అన్నయ్యవంక చూసింది అతను సోఫాలోనుండి లేచి "బహుశా నే విక్కడ వుండటంవల్ల నీకు కోపంవచ్చినట్లుంది కోమలా! నాకు క్లాసెస్ మొదలవ్వటానికి టైమవుతున్నదే!" అనేసి నేను వింటమంటున్నా వినిపించుకోకుండా పారిపోయాడు నేను నవ్వుతూ కోమలవంక చూసి "నువ్వందరినీ చదరగొట్టావు," అన్నాను కోమల నవ్వింది.

"ఊహూ! కొట్టలేదు!" 'కొట్టలేదు!' నొక్కింది. నేను ఏగ్గుతో కలవంచుకొన్నాను. కోమల నన్ను "పరేలేండి ముందు టిఫిన్ కానియ్యండి" అంది.

నేనాప్లేటును ముందుకుతోసేసి సోఫాలో వెనక్కి జారిగిలబడి కోమల ముఖంవంక చూస్తూఅన్నాను.

"టిఫిన్‌కు తొందరలేదులే కోమలా!"

"మరి దేనికి తొందర? ముందిది కానియ్యండి."

"నాకక్కర్లేదు!"

"ఏం?"

"కారణం మీ అన్నయ్య చెప్పారుగా!"

కోమల అంతరంగా మూతి ముడుచుకుంది. దాని వెనకాలనించి చిన్న చిరునవ్వు తొంగి చూస్తూంది.

"మీ రిక్కడికి గెస్టుగా వచ్చారని అన్నయ్య అన్నాడు. ఇదేనా మీ మర్యాద?"

"నే నిక్కడికి గెస్టునా కాలేదు కోమలా! నాతో పెళ్ళి కానప్పుడు దీక్కడి కెందుకొచ్చి వాడితో ఇబ్బందీ అందుకే వచ్చాను. నువ్వు మారిపోయావు నేను మారలేదు." నా మాటలతో నవ్వుతున్న కోమల ముఖం తీక్షణంగా మారింది. ఆమె చెక్కిళ్ళు మరింత ఎర్రబడ్డాయి. కాలా తీవ్రంగా అంది—

"అవును, మీరు మారలేదు. మిమ్మల్ని పొత్తిగా మొదట్లోనే అర్థం చేసుకుని వుంటే నాలోనూ మార్పువుండేది కాదు."

అదిరి పడ్డాను.

"నా కర్థం కావటంలేదు కోమలా! ఈ రెండు సంవత్సరాలనుండి ఇట్లా మాట్లాడుతూనే వున్నావు. ఇంక నే నిది భరించలేను. ఇవాళైనా విడమర్చి చెప్పు!"

కోమల నవ్వింది. ఆ నవ్వులో భావం వ్యక్తీకరించటం కష్టం.....అది హేళనో, విరసనో, బాధో, మరేమో ..."చెప్పేందుకేముందీ! మిమ్మల్ని మొదట్లోనే నేను తెలుసుకుని వుంటే మీతో నా పెండ్లి జరిగేదే కాదు. మీరు నాలో మార్పు గుర్తించవలసినఅవసరం కలిగేదీ కాదు!"

నా మనస్సుకి తీవ్రమైన దెబ్బ తగిలింది. నే నేం చేశానని అనుగుడా మనిపించింది. కానీ ప్రశ్న ఇదివరకు పాలాపాట్లు అడిగటమూ జరిగింది, దానికి సమాధానమూ వచ్చింది. ఇక ఆ ప్రశ్న అవసరం.

"సరే! మొదట్లో నన్ను అర్థం చేసుకోలేకపోయావు. ఇప్పు డ

లక్షలాది ప్రజలు వాడుచున్న
రామన్ ఇంకు
ఆంధ్రుల అభిమాన సిరా
REGAL PRODUCTS Ltd., MADRAS-14

చిత్ర (నిష్పాక్షిక సినీమా మాస పత్రిక)
కి, అభిరామపురం, 4 వ వీధి, మద్రాసు-18.
మే నంచికలో
తర్కుతుడు యోగానందం పరిచయం,
ఉత్తమ నటుడు నాగేశ్వరరావు
తాను నటించిన చిత్రాలలో పాత్రల గురించి జానకి రచన, తారల పరిచయాలు, న్యైర విహారం, లోకం పోకడ, ఇదమిద్దం, ప్రశ్నలు జవాబులు, పఠితల అభిప్రాయాలు, అర్థు ప్లేట్లు, 52 పేజీలు కొత్త స్టిల్సు - వగైరా అందమైన త్రివర్ణ ముఖచిత్రం.
విడి ప్రతి కి అణాలు. సాలువందా రు 6/-
ఏజంట్లు తక్షణం అర్డర్లు, పైకం పంపాలి. లేనిచోట్ల ఏజంట్లు కావాలి.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

విజయవాడలోని శ్రీ పి. వి. నరసింహం ఏజన్సీని మేము రద్దుచేసినాము. అందువల్ల మా తరపున ఆయన జరిపే లావాదేవీలకు మేము బాధ్యులము కాము. ఆంజనేయ ఇండస్ట్రీయల్స్, భవాని.

కర్నూల్ జిల్లాబోర్డు ఆయుర్వేద ఆస్పత్రులలో రూ. 35-1-50 స్కేలు జీతముమీద పనిచేయుటకు ఆయుర్వేద ప్రయివింగు పాసయిన కాంపౌండర్లు 10-5-54 లోగా డిస్ట్రిక్టు, సర్జనుకేటి సంబంధు, వయస్సు, సర్టిఫికేట్ నకలు వగైరా వివరములతో దరఖాస్తు కోరబడ్తైనది. స్పెషల్ ఆఫీసర్, కర్నూల్ జిల్లాబోర్డు, జనగానపల్లి.

బావట్ల మునిసిపాలిటీ

1954-55 సంవత్సరమునకు బావట్ల మునిసిపల్ పరిహద్దులోని ఈ దిగువ నుదహరించిన వారిలో ఏజు వసూలు చేసుకొను హక్కును 22-4-54 గురువారము సాయంత్రము 3 గంటలనుండి మునిసిపల్ ఆఫీసులో కమీషనరుగారిచే బహిరంగముగా వేలము వేయబడును. పాట షరతులు, యితర వివరములు మునిసిపల్ ఆఫీసు పనిచేయు కాలములో అడిగి తెలుసుకొనవచ్చును.

కూరగాయల సంత్రీ మార్కెట్లు, 2. ఎనుము మార్కెట్లు, 3. జంతువధ శాలలు, 4. చేపల మార్కెటు, 5. లారీ స్టాండు, 6. జట్కాండా మరియు ఎడ్లబండ్ల స్టాండు.

(సం) ఎన్. యు. జగ్గారావు, కమీషనరు, బావట్ల మునిసిపాలిటీ, బావట్ల. మునిసిపల్ ఆఫీసు, బావట్ల, 14-4-1954.

పెండరు నోటీసు

కసాయిఖానాలోని జంతువుల ప్రేగులు, మాంసం వగైరా చెత్తగాని, పెంట తొట్లుగాని తీసుకొని పోయేందుకు రెండు ట్రక్కు ట్రెయిలర్లు, ఒక టాంకు ట్రెయిలరు వస్తులు చేయడానికి ఈ ఆఫీసులో 28-4-54 ఉ. 11 గం. లోగా చేరులాగున పెండర్లు కోరబడుతున్నవి

పెండరుదార్లు మునిసిపల్ ట్రెజరీలో రు. 500/-లు డిపాజిట్టు చేయవలెను.

స్పెషికేషనులు, పెండరు ఫారము మునిసిపల్ ట్రెజరీలో రు. 2/-లు చెల్లించి దరఖాస్తుమీద పొందవచ్చును.

పెండర్లు మునిసిపల్ ఆఫీసులో 28-4-54 తేది ఉ. 11-30 గం. న తెరవబడును.

గెలుపొందిన పెండరుదార్లు. ట్రెయిలర్లను గుడివాడ మునిసిపల్ ఆఫీసుకు, ఇండెంటు చేసిన తేదీనుండి మూడు వారాలలోగా సప్లయి చేయవలెను.

కమీషనరు,
గుడివాడ మునిసిపాలిటి, 10-4-54.

అనుబావోరం మునిసిపాలిటీ

ఈ మునిసిపాలిటీకి 1954-55 సం॥ నకు కావలసిన లైటింగ్ సామానులు సప్లయి చేయుటకుగాను పీలు చేయబడిన పెండర్లు 4-5-54 తేదీ సాయంకాలము 5 గం॥ ల లోపున మున్సిపలు ఆఫీసులో కమీషనరుగారిచే తీసుకొనబడును. దరావతు రూ. 100/-లు. అప్లికేషనుపై పెండరు నోటీసు సప్లయి చేయబడును.

కమీషనరు.

శ్రీరామ నవమి మహోత్సవములు

మద్రాసు షెనాయ్‌నగర్‌లోని శ్రీ శాయ్ భక్త శేషయ్యగారి గృహములో (నెం. 116 ఎఫ్) ప్రత్యేకంగా నిర్మింపబడ్డ వందిరియందు 11-4-54 తేదీ సా. 6 గం. ల నుండి రా. 10 గం. ల వరకు జిల్లా జడ్జి శ్రీ ఎం. రామాను జాచారియర్, బి. ఏ. బి. ఎల్. అధ్యక్షతక్రింద శ్రీ రామ నవమి మహోత్సవము వైభవంగా జరుపబడింది. సుమారు 1,000 మంది భక్తులు ఈ మహోత్సవమునకు హాజరైనారు. శ్రీ ఎస్ బి. శేషయ్య, శ్రీరామనవమి మహోత్సవ వైశిష్ట్యతగురించి, శ్రీ శాయ్ మత సాంప్రదాయం గురించి కేవలంగా వివరించారు. తరువాత అధ్యక్షులు వాల్మీకి రామాయణ ప్రాశస్త్యమును పొగుడుతూ ప్రసంగించారు. వత్సయప్ప హైస్కూలు హెడ్ మాస్టర్ శ్రీ టి. చెంగల్వరాయపిళ్ళ, శ్రీ వి. కృష్ణమూర్తి, బి. ఏ. బి. ఎల్, ప్రొఫెసర్ ఎం. వి. సీతారామన్, పిన్నాన్ రాంకేషాద్రిశాస్త్రిగార్ల ఉపన్యాసానంతరం భక్తులకు విభూతి ప్రసాదములు యివ్వబడెను.

ఆంధ్రప్రభ
సంపాదకుడు: శ్రీ వెంకటేశ్వర రావు
1954 ఏప్రిల్ 18, ఆదివారం

జాతీయ సాహిత్యం

ఆంధ్ర, కన్నడ, తమిళ, కేరళ, ఓఢ్ర, వంగ, హిందీ, మహారాష్ట్రీ, గుజరాతీ—ఇత్యాది సాహిత్యాలు మన కున్నా, భారతీయ సాహిత్యంగా పేర్కొనదగింది కేవలం సంస్కృతానికి మాత్రమే పరిమితమని చెప్పవచ్చు. సంస్కృతం నేడు జీవద్భాష కాదు కాబట్టి, ఆ భాషలో నున్నట్టిది ప్రాచీన భారత సాహిత్యమే కాని, ఆధునిక సాహిత్యం కానేరదు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొనే కావచ్చు, మన ప్రధాన దేశభాష లన్నింటికి సమానంగా చెందగల నవభారత సాహిత్యాన్ని సృష్టించవలసిన ఆవశ్యకత కలదని ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ నిన్న చిదంబరంలో ప్రారంభమైన అఖిల భారత రచయితల మహాసభలో హెచ్చరించారు.

నెహ్రూ కోరుతున్న జాతీయ సాహిత్యానికి జాతీయ భాషా వ్యాప్తి దోహద మివ్వగలదనడం నిస్సందేహమైనా, అంతకంటె కూడా జాతీయ దృష్టి ముఖ్యం. "హిమాలయాలు నావి. అక్కడ మబ్బు తెరలను చీల్చుకుంటూ తలఎత్తి నిలుచున్నవాడిని నేనే. కన్యాకుమారి అగ్రం నాది. అక్కడ మూడు సముద్రాలు నా పాదాలనే కడుగుతున్నాయి. అస్సాం అడవులు నావి. వాటి నీడలు నా చల్లదనానికే. రాజపుటానా యెడారులు నావి. నానాటికి వాటి పెరుగుదల నా శక్తియుక్తులకు ఒక పెద్ద సవాలే"—ఈ భావం ప్రతి భారతీయ పౌరుని మెదడునే కాక, గుండెలను కూడా కదలించి, అతడిని ఊపివేయ గలిగిననాడే భారత జాతీయ సాహిత్య సృష్టి సాధ్యమౌతుంది. ఇందుకు మారుగా ఎక్కడికక్కడ రాష్ట్రాల, ప్రాంతాల, భాషల, మతాల, కులాల, వర్గాల అడ్డుగోడలను కట్టుకుంటూపోయి రచయితలు తమ దృక్పథాన్ని సంకుచిత పరచుకుంటే వారు చేయగలిగినవి సంకుచిత రచనలే కాగలవు.

ఏ దేశంలోనైనా, ఏ కాలంలోనైనా సాహిత్యం విలువలు దానిలో ప్రస్ఫుటమయ్యే దృక్పథ వైశాల్యంపైనే ఆధారపడి వుంటాయి తప్ప, అది రచించబడిన భాషపైనా కాదు, ఆ భాష వ్యాప్తిపైనా కాదు. బెంగాలీ అఖిల భారత భాష కాదు; అయినా బంకిం చటర్జీ, రవీంద్రనాథ్ టాగోర్, శరచ్చంద్ర చటర్జీ ఆ భాషలో చేసిన రచనలను భారతీయు లందరు కళ్లకు అద్దుకోవడం లేదా? ఈ ముగ్గురిలో టాగోర్ దృష్టి కేవలం విశ్వవిశాలమైంది కాబట్టి, ప్రపంచ ప్రజలే ఆయనకు నీరాజనా లెత్తుతున్నారు. విదేశాల నుంచి కూడా ఇట్టి ఉదాహరణలను పెక్కింటిని చూపవచ్చు. నార్వే జానెడు, బెల్జియం దేశం. అయినా, ఇబ్సెన్ ప్రపంచ నాటకకర్తగా మన్నలు పొందడం లేదా? స్వీడన్ మన రాష్ట్రాలలో కొన్నింటికంటె చిన్నది. అయినా, స్ట్రిండ్‌బర్గ్ కూడా ఇబ్సెన్ సరసను పూజ లందుకొనడం లేదా?

జాతీయ సాహిత్య సృష్టికోసమే కాక, అసలు తమ రచనలకు ఉత్తమ సాహిత్య గౌరవం అబ్బడం కోసమైనా, రచయితలు స్వసంఘాన్ని దాటి, సమకాలాన్ని దాటి ఆవలికి నిశితంగా దృష్టిని సారించగలిగి వుండాలి. ఆ శక్తి వారికున్నదా? వారు స్థానిక విషయాలను గురించి వ్రాసినా, దానికి శాశ్వతత్వం సిద్ధిస్తుంది. నిజానికి రామాయణ, భారత యుద్ధాలు స్థానిక సమరాలే. అయినా, మహాకవులైన వాల్మీకి, వేదవ్యాసులు ఆస్థానిక గాథలకే అమరత్వం సాధించలేదా? గ్రీసు చరిత్రలో హోమర్ మహాకవికూడా ఒక స్థానిక యుద్ధానికి ప్రపంచ సాహిత్యంలో ఇంతటి ఉన్నత స్థానాన్ని సాధించాడు.

ఒక విశాల దృక్పథమే ఉత్తమ రచనలకు చాలదనుకోండి. ఊహాపటిమ, సున్నిత హృదయం, నిత్యాన్వేషణ, లోక పరిజ్ఞానం, భాషానైపుణ్యం, వాటి నన్నింటినీ మించి, అందని దానికై ఏదో తపన-సాహిత్య వ్యవసాయానికి ముఖ్యమనుకోండి. ఇన్ని కూడి వచ్చినా, సాహిత్య సేవకు అనువైన సాంఘిక పరిస్థితులు కూడా అవసరమనుకోండి. అయినా, రచయితకు విశాల దృక్పథం ప్రథమావశ్యకత అని చెప్పక తప్పదు. ఈ విషయాన్ని భారత రచయితలకు నూరిపోయడానికి చిదంబరం మహాసభ ఉపకరించ గలదనే ఆశిస్తున్నాము.

భారత జాతీయ సాహిత్యం-నెహ్రూ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

"రచయితల మహాసభవల్ల నాకు గల శ్రద్ధాసక్తులను బట్టి మాత్రమే కాక, అది తమిళ విజ్ఞాన పీఠంలో జరుగుతున్నదనే కారణంకూడా నే నిక్కడకు వచ్చాను. తమిళంతో నాకు పరిచయం లేకపోయినా ఇది భారత దేశంలో చాలా ముఖ్యమైన భాష అని చెప్పగలను.

"నే నొక రచయితనని డాక్టర్ రామస్వామి అయ్యర్‌గారు చెప్పారు. అవును—నేనుకూడా రచయితనే ఏదో విధంగా యిది సంభవించింది, ఇకముందు నేను రచనా వ్యాసంగం చేసే అవకాశముంటుందో లేదో నాకు తెలియదు. నేను వ్రాసేవాటికి ఏమైనా విలువవున్నా లేకపోయినా వాటివల్ల నాకు మాత్రం విశేష ప్రయోజనం చేకూరిందని చెప్పక తప్పదు.

"నేడు మనందరం నవ భారత నిర్మాణమనే మహాకార్య నిర్వహణలో మునిగి వున్నాం, వందవర్షప్రణాళికలో సారస్వతం గురించి, రచయితలను గురించి, కళోపాసకులను గురించి చర్చింపబడిందో, లేదో నాకు జ్ఞాపకం లేదు. కాని, ప్లానింగ్ కమిషన్ కాని, దానికి సంబంధించిన వారు కాని ఆవిషయాన్ని విస్మరించినట్లు భావించకూడదు అయితే, తక్కిన విషయాలకు ప్లానింగ్ కమిషన్ ఎక్కువ ప్రాధాన్య మిచ్చివుండవచ్చు. ఆకలితో బాధపడుతున్న వ్యక్తితో ఉత్తమ సారస్వతం గురించి మాట్లాడి లాభం లేదు. మతం గురించి కాని, నీతిని గురించి కాని మాట్లాడే ముందు అతడికి తిండి పెట్టాలి. అలా తిండి పెట్టడమే ఉత్తమనీతి.

"అయితే, వందవర్ష ప్రణాళికలో ఈ విషయం పేర్కొనబడకపోయినా రచయితల మహాసభ వంటి సంస్థ దీనిని గురించి యోచించడం అవసరం. ఇటీవలనే ఇండియా ప్రభుత్వం విద్యాశాఖ సాహిత్య అకాడమీని నెలకొల్పింది. ఈ అకాడమీకి రచయితల మహాసభకు సన్నిహిత సహకారం పొసగగలదని ఆశిస్తున్నాను. ఇండియాలోని ప్రధానమైన దేశభాషల వికాసానికి అకాడమీ దోహద మిస్తుంది.

"భాష విషయంలో ప్రజలు అనవసరంగా, ఆవేశ వివశులౌతారు భాషను కొందరు రాజకీయాలలోకి తీసికొనివస్తారు, ఇందువల్ల భాషకు, రాజకీయాలకు కూడా హాని కలుగుతున్నది.

"నేడు మనం పరివర్తన ఘట్టంలోనున్నాం. ఇండియాలోని వివిధ భాషలను ఎలా వికసింప జెయ్యాలనేదే కాక, వివిధ భాషలవారిని ఎలా సన్నిహితులను చెయ్యాలనే సమస్య కూడా నేడు మనలను యెదుర్కొంటున్నది. అంటే ఆయా భాషలు తమ సహజ ధర్మాన్ని కోల్పోయి. యితరభాషల స్వభావాన్ని ఎరువు తెచ్చుకోవాలని నా అభిప్రాయం కాదు.

"వివిధ దేశభాషలలో భారతీయ సారస్వతమనే దానిని సృష్టించడమే నేడు రచయితల కర్తవ్యమని నా విశ్వాసం. ఒకరి భావాలను ఒకరు గ్రహిస్తే ప్రజలు మరింత సన్నిహితు లౌతారు. సాహిత్య అకాడమీ ప్రధాన లక్ష్యమిదే. రచయితల మహాసభ లక్ష్యం కూడా యిదే ననుకొంటాను. తమిళం, హిందీ, హిందుస్థానీ, మరాఠీ, ఉరుదు సారస్వతాలు వేర్వేరుగా వర్ధిల్లుతూనే వుంటాయి. వాటిలో జోక్యం చేసికోడం నా అభిమతం కానే కాదు. కాని, ఒకరి సారస్వతం గురించి ఒకరు తెలిసికోడానికి మార్గాలను సృష్టించడం అవసరం, అంటే వివిధ దేశభాషలలో భారతీయ సారస్వతాన్ని సృష్టించాలన్న మాట.

"ఇది తీర్మానాలవల్లను, ఆదేశాలవల్లను జరగదు. లేత మొక్కవలె భాష కూడా సుకుమారంగా పెరుగుతుంది. భాషకు వికాసం నిలిచి పోయిందంటే అది మృతమయిం దన్న మాట. అందువల్ల మన భాషలు సహజంగా వికాసం పొందేటట్టు అవకాశాలు కల్పించాలి. రచయితలకు, కవులకు, నవలా కర్తలకు అభివృద్ధి పొందడానికి అవకాశాలు కల్పించాలి.

"ఏ దేశంలోనైనా, ముఖ్యంగా ఇండియా వంటి దేశంలో భాషకుగల ప్రాధాన్యంఇంతంత కాదు పరిస్థితుల ప్రాబల్యం వల్ల నేను అలవరచుకొన్న రచనా వ్యాసాంగం నాకు చాలా ప్రయోజనం కలిగించింది. నేను నా కార్యకలాపాలను రాజకీయ రంగానికి మాత్రమే పరిమితం చేసివుంటే బాలా నష్టపోయేవాడిని.

"వందవర్ష ప్రణాళిక ఆంతర్యమేమిటో నవ భారత నిర్మాణానికి లక్ష్యమేమిటో మనం విస్మరిస్తే, అసలు పీటికేమీ ప్రాధాన్యం వుండదు. భారత ధర్మాన్ని వ్యక్తంచేసే బాధ్యత రచయితలపైన, కవులపైన, కళోపాసకులపైన వున్నది. గ్రంథ రచన చేసే ప్రతి రచయిత యిది వ్యక్తం చేస్తాడని నేను చెప్పరాదేలేదు తరచుగా చదివేవారికి తలనొప్పి కలిగించేటట్టే పుస్తకాలు వుంటాయి. మనం ఉత్తమ గ్రంథాలను, సారస్వతాన్ని సృష్టిస్తున్నామని భావించి ప్రయోజనంలేదు. మనం వ్రాసే పుస్తకాలు కొన్ని ఒకమాదిరిగా వుంటున్నాయి. కాని, ఉత్తర భారతంలో సామాన్య రచయితలు కూడా తాము పెద్ద ప్రతిభాశాలురమని, ప్రతిభాశాలురనిమిత్తమే తాము గ్రంథరచన చేస్తున్నామని భావించే ప్రవృత్తి కనబడుతున్నది.

"విమర్శలో కూడా సరైన ప్రమాణాలు యింకా యేర్పడలేదు. ఏ గ్రంథాన్ని అయినా, ఏ విమర్శకుడైనా విమర్శిస్తే రచయితతో అతడికి తగాదాలు రావడం, యితర విదాలో లెక్కు చిక్కులు కలగడం తటస్థిస్తున్నది. అందుకనే నాతి కఠినంగా విమర్శించడానికి కూడా అనేకమంది జంకుతున్నారు. గ్రంథ రచనకే నేను అత్యధిక ప్రాముఖ్య మివ్వను ఆ గ్రంథంలో ఏమున్నదనే విషయానికే, ఆ గ్రంథం ఎటువంటి భావావేశాన్ని పురికొల్పుతుందో ఆ విషయానికే ప్రాధాన్య మిస్తాను. భారతదేశం గొప్పది కావాలంటే ఆ భావావేశాన్ని కలిగివుండాలి.

"అయితే, ప్రపంచంలో కేవలం భావావేశం వున్నంత మాత్రాన లాభంలేదు. వంతెనలు, ఫ్యాక్టరీలు, ప్రాజెక్టులు అవసరం. ప్రజలందరికీ వసిపాటలు కల్పించాం. గతంలో నిర్లక్ష్యం చెయ్యబడ్డదానికి ప్రాధాన్య మివ్వాలి.

మన వారసత్వం

"ఇండియా ఈనాడు సాధిస్తున్న మన కార్యాలే కాక, వేలాది సంవత్సరాలుగా యిది వరకు నిర్వర్తించిన కృషి యావత్తు మనకు వారసత్వంగా సంక్రమించినదే. భారతదేశం యింతవరకు సాధించిందే కాక, మొత్తం ప్రపంచం సాధించింది కూడా మనకు వారసత్వమే. అందువల్ల మనం విశాల మనస్కులమై దానివల్ల ప్రయోజనం పొందాలి.

"రచయితలు, కళోపాసకులు విశాల భారతాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. వారు ఏదో ఒక భాషలో మాత్రమే వ్రాసినా, భారత ధర్మమే వారిని ప్రేరేపించాలి. రచయితల సభకాని, సాహిత్య అకాడమీ కాని ఈ సందర్భంలో చెయ్యగలిగింది చాలావున్నది. అయితే, రచయితలు సమగ్ర వికాసం పొందడానికి యివి అవకాశాలు మాత్రమే కల్పిస్తాయి. ఆ అవకాశాలను వినియోగించుకొని, పైకి వచ్చేవారు పైకి రావడానికి ప్రయత్నించాలి. మన దేశంలో ఏనాడూ ప్రతిభాశాలురకు కొరతలేదు. తగిన అవకాశాలు కల్పిస్తే, మన దేశంలో అన్ని రంగాలలోను ఎంతో మంది ప్రతిభాశాలురు బయటపడగలరనే నా విశ్వాసం.

"నేడు అంతర్జాతీయ రంగంలో అభిప్రాయభేదాలు పరస్పర విందలకు దారితీస్తున్నాయి. ప్రధాన సమస్యలపై సఖ్యతైన వాదోపవాదాలు జరగడం లేదు. ప్రతివాడు కొన్ని విశ్చితాభిప్రాయాలు పెట్టుకొని, వ్యవహరిస్తున్నాడు. ఆ అభిప్రాయాలలో ఏకీభవించని వారిని దుర్మార్గులుగా జమకడుతున్నారు. ప్రపంచ సమస్యలను హింసద్వారానో, అణు ప్రయోగంవల్లనో పరిష్కరించ జూడడం వల్లనే ఈ వివర్యాయం కలుగుతున్నది.

"రచయితలు నిర్వహించవలసిన పాత్ర యిక్కడనే వున్నది. ప్రశాంత వాతావరణంలో ఇటువంటి ఘర్షణలకు దూరంగా, నిష్పాక్షికంగా విమర్శించడం వారికి సాధ్యమౌతుంది. కనకనే ఆవేశ కావేషాలు పెరిగిపోతునప్పుడు రచయితలు నిర్వహించే పాత్రకు ప్రాధాన్యం వస్తుంది. గొప్ప రచయిత, గొప్ప మేధావి కూడా అయివుండాలి. అలాగేనందువల్ల ప్రపంచంలో ఏదో ఒక విధమైన రచనను త్వరగా సాగించడమే కనిపిస్తున్నది కాని, దానిలో ఆలోచన వున్నట్టు కనబడడం లేదు.

"జర్నలిజం ప్రభావంకూడా ఇందుకు కారణం కావచ్చు. అనుదినం అనేక సంఘటనలు జరుగుతూవుంటాయి. వాటిని గురించి వెంటనే వ్యాఖ్యలు, విమర్శలు చెయ్యవలసి వుంటుంది. ఆలోచించ దానికి తగిన వ్యవధి వుండదు, ఇది పారిశ్రామికాభివృద్ధిని బట్టి, తత్సంబంధమైన సభ్యతనుబట్టి కలిగిన వర్యవసానం కావచ్చు. ఒక విధంగా హైడ్రోజన్ బాంబు ఒక పర్యవసానమైతే యిది మరొక పర్యవసానం, ఈ సందర్భంలోనే రచయితలు చెయ్యవలసింది చాలా వున్నదని నేను అభిప్రాయ పడుతున్నాను.

"భారతీయ సారస్వతాన్ని సృష్టించడం వల్ల భారత రచయితలు తమ ప్రభావాన్ని ప్రపంచంపై కూడా చూపవచ్చు."

ఇరాన్ బియ్యం మారకానికి చర్చలు

కొలంబో, ఏప్రిల్ 17—ఇరాన్‌నుంచి జపాన్ ఖరీదుచేసే లంకకు వంపిన 13 వేల టన్నుల "చంపా" బియ్యాన్ని చైనాకుఇచ్చి, దానికి మారకంగా చైనా బియ్యాన్ని తీసికోడానికి చైనా ప్రభుత్వంతో లంక ప్రభుత్వం చర్చలు ప్రారంభించింది.

ఇరాన్‌తో తనకుగల సంబంధాలను చెడగొట్టుకోడానికి ఇష్టంలేక ఈ బియ్యాన్ని తను ఖరీదు చేసినట్టు జపాన్ ప్రకటించింది.

ఏప్రిల్ 15 వ తేదీని వాసాబ్లాంకా సమీపంలో ఒక లెవెల్ క్రాసింగ్‌వద్ద ఒక మొరాకన్ తీ, తన ఐయిదుగురు బిడ్డలను వెంట బెట్టుకొని రైల్వే పట్టాలను దాటుతూవుండగా, రైల్వే ఇంజన్ వారిమీదనుంచి పోయిన పరిణామంగా ఆ ఆరుగురు కూడా దుర్మరణం పాలైనారు.

"అట్లాగే?"

"అట్లాగే!" ఆమెను వెక్కిరిస్తూ అన్నాను. ఇద్దరం కొంచెంసేపు మౌనంగా తరంగాల వైపు చూస్తూ వూరుకున్నాం.

"నేను మాయింటికి వచ్చిన తరువాత అనుక్షణమూ మీరే గుర్తుకువచ్చేవారు. ఎంతమర్చిపోదామన్నా మరువలేక పోయేదానిని. ఇక్కడకు వచ్చినదగ్గరనుంచీ మీరు నావంక బాధగా చూడటం నేను తనరిన ప్రేమగా పలుకరించటం ఇవన్నీ గుర్తుకువచ్చి చాలా బాధగా వుండేది. ఎప్పుడూ ఏడుస్తూనే వుండేదాన్ని. ఎన్నోసార్లు మీరిక్కడికివస్తే బాగుండు ననుకొనేదానిని. మీ రిక రారేమోననే ఆలోచన కలిగినప్పుడు వణికిపోయేదాన్ని. మిమ్మల్నింత ప్రేమిస్తున్నానని ఎప్పుడూ అనుకోలేదు అంది కోమల."

"ఆమెను కొన్నాళ్ళు నీకు దూరంగావుంచు అరుణ్! అప్పుడుకానీ ఆమెకు జ్ఞానంరాదు," అన్నమహీ మాటలు గుర్తు వచ్చాయి. మాహీ దేవత! మాహీకి మనసులోనే నమస్కరించాను. ఈ సంతోష వార్త మాహీకి చెప్పాలని హృదయం తొందర ఎడింది. "ఇక పోదామా కోమలా! రేపటి పడింది." కోమల లేచింది సముద్రం వంకా, నావంకా చూస్తూ నవ్వుతూ అంది.

"పోటు తగ్గి ఆటు ప్రారంభమయింది."

మళ్ళీ పోటీ రాదని నమ్మక మేమిటీ?"

"పోనీలెండి మళ్ళీ ఆటు వస్తుందిగా!" గారాబంగా నవ్వింది.

"ఎంతయినా చదువుకున్న దానివి....!" నవ్వాను. కోమల కూడా శ్రుతి కలిసింది. ఇద్దరం నవ్వుకుంటూ ఆసంజ చీకట్లో సాగిపోయాం!

భాషలో శాత్రవం

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి)

అన్నామలైనగర్, ఏప్రిల్ 16—ఉద్రేక స్వభావులైనవారు భాష విషయం వచ్చేసరికి ఎలా ఆవేశవివశులౌతారో నిరూపించడానికి ప్రధాని నెహ్రూ ఒక ఉదంతం చెప్పారు. అఖిల భారత రచయితల మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ ఆయన యిలా అన్నారు;

"దాదాపు 30 ఏళ్ళ కిందట ఐరిష్ విప్లవ సందర్భంలో ఐర్లండ్‌వారైన ఒక తీ వద్దనుంచి నాలుగు రోజుల కిందట నా కొక జాబు వచ్చింది. ఆమె యిప్పుడు వృద్ధురాలు; విభ్రాంతిగా జీవితం గడుపుతున్నది. కాని, ఐరిష్ విప్లవం నాటి ఆవేశం, పొంగు ఆమెలో చల్లారలేదు. నేను అర్థం చేసికోడానికి వీలుగా ఇంగ్లీష్‌లో వ్రాయవలసి వచ్చినందుకు చింతిస్తూ ఆమె యిలా పేర్కొన్నది:—"శత్రువుల భాషలో వ్రాయవలసి వచ్చినందుకు విచారిస్తున్నాను"

దీనినిబట్టి భాష ప్రజల జీవితంలో ఎంతగా పెనవేసికొని వుంటుందో తెలుస్తున్నది.

ఫ్రాన్సు అధ్యక్షునికి జుయిన్ లేఖ

యూరప్ రక్షణ సంధిపై తన వైఖరిని వివరిస్తూ

పారిస్, ఏప్రిల్ 16—యూరప్ దక్షిణ ఒడంబడికను ఆక్రోర్‌లో తానువిమర్శించడానికి తన "గాఢమైన ఆవేదన"కారణమనివివరిస్తూ మార్షల్ ఆలీఫోన్స్ జుయిన్ ఫ్రాన్సు అధ్యక్షుడు ముస్యూర్ రెనీకోటికి వ్రాసిన లేఖను స్వతంత్ర ఫ్రెంచి రాజకీయ వారపత్రిక 'ఎక్స్‌ప్రెస్' నేడు ప్రకటించింది.

ఈ ఉపన్యాసమే మార్షల్ జుయిన్ పదవ్యుతికి కారణమయింది. అయితే మధ్య యూరప్‌లోని అట్లాంటిక్ బలాలకు ఆయన ఇంకా నాయకుడుగానే వున్నాడు.

జూన్‌లో తనకు 65 వ ఏడు రాగానే ఈ పదవిని కూడా ఆయన వదులుకోగలడని విశ్వసనీయ వర్గాలవారు అంటున్నారు.

గత సంవత్సరాంతంనుంచి ఇండో-చైనాకు విశేషంగా ఫ్రెంచి సైన్యాలు పంపబడడంతో, యూరప్‌లో ఫ్రాన్సు భద్రతకు ప్రమాదం వాటిల్లుతున్నదని, ఈ పరిస్థితిలో ఏ ఒడంబడికలోనైనా చేరడం అభిలషణీయంకాదని-ఒడంబడికపరంగా జర్మనీకి త్వరలో పాలుల్యం సమకూరగలదనీ మార్షల్ జుయిన్ అన్నాడు.

ఫ్రెంచిసేనాని రాజీనామా

మాట నిజంకాదట

ఇండో-చైనాలోని ఫ్రెంచి సేనాని కర్నల్ క్రిస్టియన్ డి కాస్ట్రియాన్ రాజీనామాఇచ్చినట్లు వ్యాపించిన వార్తలు నిజం కావని వాషింగ్టన్‌లోని ఫ్రెంచి రాయబారి కార్యాలయం ప్రకటించింది.

మధ్యప్రాచ్యంలో అమెరికా విధానం

ఐసెన్‌హోవర్‌కు అమెరికా ప్రముఖుల ప్రతిపాదన

న్యూయార్క్, ఏప్రిల్ 16—కల్లోలం అనివార్యమైతే సోవియెట్ యూనియన్ మాత్రమే లాభం పొందగల మధ్య ప్రాచ్యంలో యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అనుసరించదగిన నూతన విధానానికి ప్రాతిపదికగా, తాము ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు అందజేసిన ప్రతిపాదనలను 19 మంది అమెరికన్ ప్రముఖులు నేడు ప్రకటించారు.

అరబ్ దేశాలలో ఆకలికి ప్రతికూలంగా తిరుగుబాటు జరిగే పక్షంలో దౌర్జన్యం జరుగుతుందిగనుక, అలాటి పరిస్థితిలో విదేశాలు ఇచ్చే ఆయుధాలు స్వదేశ ప్రజలపైనే ప్రయోగించే ప్రమాదం వుంటుంది గనుక, అమెరికా గాని, దాని మిత్రరాజ్యాలు గాని అరబ్ దేశాలకు ఆయుధాలై తేనేమి, గ్రాంటులై తేనేమి ఇవ్వకూడదని వారు సూచించారు. అరబ్ రాజ్యాలకు ఆయుధా లిస్తే, వాటిని ఇజ్రాయల్‌పై ప్రయోగించే ప్రమాద మున్నదని కూడా వారు తెలిపారు.

మిత్రరాజ్యసమితి నిధినుంచి మధ్య ప్రాచ్య సాధనసంపత్తుల అభివృద్ధికి 35 కోట్ల డాలర్ల సహాయం ప్రారంభంలో చేయాలని, అరబ్-పాలస్తీనా యుద్ధం ముగిసి, అరబ్ నిర్వాసులకు స్వదేశాలలో పునరావాసం ఏర్పాటుచేసిన తర్వాత ఈ ఆర్థిక సహాయం చేయబడుతుందని షరతు పెట్టాలని సూచించారు

సంతకాలు చేసిన వారిలో డాక్టర్ హెన్రీ అట్కిన్‌సన్, (వర్కింగ్ పీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి), మార్గరెట్ మల్కిన్ బెన్నింగ్‌సతి (నవలా రచయిత్రి), ఫ్రాంక్ బ్రిట్‌సన్ (పాలస్తీనా ఆంగ్లో-అమెరికన్ దర్యాప్తు సంఘం సభ్యుడు), రైట్ రెవరెండ్ బ్రాన్లెస్ జి. గిల్బెర్ట్ (రిఫైర్డ్ న్యూయార్క్ బిషప్), పెరీ రెవరెండ్ ఇవాన్‌లీ హార్డ్ (ప్రపంచ మెథడిస్ట్ కౌన్సిల్ అధ్యక్షుడు), డాక్టర్ ఓహన్ మాక్, జేమ్స్ పాటన్ (నేషనల్ ఫార్మర్స్ యూనియన్ అధ్యక్షుడు), జాక్ బోటోఫ్స్కీ (ఇంటర్నేషనల్ ఇండస్ట్రియల్ ఆర్గనైజేషన్సు కమిటీ కాంగ్రెస్ చెయిర్మన్) కలరు.

"టాస్" ఆరోపణ

లండన్, ఏప్రిల్ 16—ఆఫ్ఘనిస్తానును కూడా మధ్య ప్రాచ్య రక్షణ సంధిలో జరికించడానికి కొన్నివర్గాలవారు ప్రయత్నిస్తున్నారని సోవియట్ వార్తా సంస్థ "టాస్" ప్రకటించినట్లు నే డిక్కడ చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

పాకిస్తాన్ ప్రభుత్వం ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వంతో అన్ని విధాల సహకారం పొందడానికి ప్రయత్నిస్తున్నట్లు పాక్ ప్రజలు అనుకుంటున్నారని కరాచీనుంచి వార్తలు వచ్చాయని "టాస్" తెలిపింది.

"మధ్యప్రాచ్యంలో ప్రస్తుతం ఏర్పాటవుతున్న మిలిటరీ పొత్తులో ఆఫ్ఘనిస్తాన్‌ను లాగడానికి కొన్ని వర్గాలు ప్రయత్నిస్తున్నవి.

పాకిస్తాన్ విద్యుచ్ఛక్తి కేంద్రాలనుంచి ఆఫ్ఘనిస్తాన్‌కు విద్యుచ్ఛక్తి సరఫరా, రోడ్లు వేయడం మున్నగువాటిలో పాకిస్తాన్ సహాయంవిషయమై చర్చించాలని కాబూల్‌లోని పాకిస్తాన్ రాయబారి ఆఫ్ఘన్ ప్రభుత్వానికి ప్రతిపాదన చేసినట్టు అతివిశ్వసనీయంగా తెలుస్తున్నదని, పాకిస్తాన్ "ప్రెస్" "వత్రిక వ్రాసింది. ఈ ప్రతిపాదన అమెరికా అనుమతితో చేయబడింది. దీని వుద్దేశం మిలిటరీ పొత్తులో ఆఫ్ఘనిస్తాన్‌ను లాగడమే" అని "టాస్" వార్తా సంస్థ తెలిపింది.

స్వాతంత్ర్య సమరం మిగిలిన ఘట్టాల

ఫ్రెంచి ఇండియ